


4లో

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు


# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 305 మంగళవారం 3 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# విభజన అంశాలపై

## ఏపీ, తెలంగాణ సీఎస్‌ల భేటీ...

### తేలని విద్యుత్ బకాయిల అంశం

దాదాపు రెండు గంటల పాటు సాగిన అధికారుల సమావేశం

లేబర్ సెస్ పంపకానికి కుదిరిన అంగీకారం

డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయం



అమరావతిడిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త): ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశాలపై జరిగిన రెండు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో మూడు అంశాలు కొలిక్కి రాగా, విద్యుత్ బకాయిల అంశం మాత్రం తేలలేదు. విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ ఈరోజు ఏపీలో భేటీ అయింది. ఇరురాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమైంది.రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ-తెలంగాణ మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. ఈ పన్నుల పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్లుగా తెలుస్తోంది. 9, 10వ షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల అంశం కూడా తేలలేదు.ఉద్యోగుల మార్పిడిపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయించారు. విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సీఎస్‌లు నిర్ణయించారు.

## ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం అంబులెన్సులు ప్రారంభించిన సీఎం

పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?

మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం

మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన

దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి

ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది

హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి

గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్



## ప్రభుత్వంపై విషప్రచారాన్ని

# తిప్పికొట్టండి

హైదరాబాద్,డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు.

మిగతా 2లో.





# వాజేడు ఎస్ఐ ఆత్మహత్య

సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని మరణించిన ఎస్ఐ


పూసూరు ఫెరిడో రిసార్ట్‌లో సంఘటన

ఆత్మహత్యపై పలు అనుమానాలు

ఈనెల 6న ఎంగేజిమెంట్‌కు ముహూర్తం ఫిక్స్..

వ్యక్తిగత కారణాల వల్లే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఉన్నతాధికారుల వెల్లడి

2లో.



# మహిళా కానిస్టేబుల్ పరువు హత్య

- పరువు కోసం అక్కను చంపిన తమ్ముడు
- కారుతో ఢీకొట్టి, కొడవలితో నరికి...
- కులాంతర వివాహమే కారణం

2లో.

# గ్రేటర్ పరిధిలో సిక్స్‌లేన్ ఫ్లైఓవర్?

- నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి అరాంఘర్ ఫ్లైఓవర్
- త్వరలో సీఎం చేతుల మీదుగా జాతికి అంకితం చేసే అవకాశం

**హైదరాబాద్, డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త):** ట్రాఫిక్ కష్టాలతో కునారిల్లుతున్న జంటనగరాల వాసులకు మరో శుభవార్త. నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి అరాంఘర్ సిక్స్ లేన్ ఫ్లైఓవర్%ో% ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పట్టాలెక్కబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైంది. ఇది భాగ్యనగరంలోనే అతిపెద్ద రెండో ఫ్లైఓవర్. 24 మీటర్ల వెడల్పు, నాలుగు కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్ కోసం 636 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఫ్లైఓవర్‌కు రెండువైపులా ఎనిమిది కిలోమీటర్ల సర్వీస్ రోడ్డు పూర్తి చేయడమే ప్రాజెక్టులో అతి పెద్ద సవాల్. అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేసి సర్వీస్ రోడ్‌ను చకచకా నిర్మిస్తున్నారు.ఫ్లైఓవర్ పనులు దాదాపుగా 90 శాతం పూర్తయ్యాయి.

మిగతా 2లో.



# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్
- రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల
- రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త): పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్,

మిగతా 2లో.



# రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

## ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం

-నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త): పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మిగతాది 2లో...



# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ

ముగ్గురు చిరు వ్యాపారులు దుర్మరణం



2లో.

# చేవెళ్లలో ఘోరరోడ్డు ప్రమాదం

## అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ
## ముగ్గురు చిరు వ్యాపారలు దుర్మరణం



వికారాబాద్,డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త):
రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారంది. హైదరాబాద్ -బీజాపుర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో హైదరాబాద్- బీజాపుర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన కూరగాయల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనా స్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సీఎం రేవంత్






సిద్దిపేట,డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త): సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# గ్రేటర్ పరిధిలో సిక్స్‌లేన్ ఫ్లైఓవర్?

(మొదటి పేజీ తరువాయి)
హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో కలిసి బల్దియా కమిషనర్ ఇటీవలే పనులను పర్యవేక్షించారు. నాలుగు రోజుల్లో సర్వం సిద్ధమై.. సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం అవుతుంది. నగరం అంతటా పట్టణాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన "ప్రజాపాలన%-%ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ఫ్లై ఓవర్ వల్ల శాస్త్రిపురం, కాలాపత్తర్ వంటి కీలకమైన జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇది గనుక అందుబాటులోకి వస్తే.. జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు వెళ్లేవారికి ట్రాఫిక్?ఇబ్బందులు తప్పుతాయి. తాడ్?బన్, దానమ్మ హట్స్, హసన్ నగర్ జంక్షన్లలోని ట్రాఫిక్ ?సిగ్నల్స్ వద్ద ఇక ఆగాల్సిన పనే ఉండదు. జూపార్క్‌కు వచ్చే సందర్శకులు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయాణం సులభతరం అవుతుంది.

# రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)
పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

# వాజేడు ఎస్సై ఆత్మహత్య



ములుగు డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త):
ములుగు జిల్లా, వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీశ్ (30) మండల పరిధిలోని పూసూరు గోదావరి వంతెన సమీపంలో ఉన్న ఫెరిడో రిసార్ట్‌లో సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యక్తిగత కారణాల వల్లే ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడ్డారని ఉన్నతాధికారులు వెల్లడించినప్పడికీ ఆయన మృతిపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్న సమయంలో ఓ యువతి ఉండటంతో అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఆదివారం రాత్రి 7 గంటలకు పూసూరు రిసార్ట్‌కు వెళ్ళిన ఆయన సోమవారం ఉదయాన్నే సుమారు 6.30 సమయంలో తన సర్వీస్ రివాల్వర్‌తో గదిలో నుదుటిపై కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇటీవలే అతని తల్లిదండ్రులు పెళ్ళి సంబంధం కుదిర్చారు. ఈ నెల 6వ తేదీన దీనికి సంబంధించిన ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం ఉండగా ఇంతలోనే ఆత్మహత్యకు పాల్పడటంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీగా విలపించిన తీరు అక్కడివారిని కంటతడి పెట్టించింది. ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ మండలంలో మంచిపేరు సాంపదించుకున్న హరీశ్ ఆత్మహత్య వెనుక ఏదో బలమైన కారణం ఉందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడ్డారనే సమాచారంతో సంఘటన స్థలానికి వాజేడు, వెంకటాపురం మండలాల సిఐ బండారు కుమార్, ములుగు ఎస్పి శబరీష్ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. వ్యక్తిగత కారణాల వలన హరీశ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అక్కడ ఉన్న యువతి ఎవరు అనే దానిపై సమగ్ర విచారణ జరిపి నిజనిజాలు వెల్లడిస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా వైద్యశాలకు తరలించారు.

%జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గోరుకొత్తపల్లి మండలం, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన రుద్రారపు రామయ్య, మల్లికాంబ దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. రెండవ కుమారుడు రుద్రారపు హరీశ్. రైతు కుటుంబం నుంచి వచ్చిన హరీశ్ ఎంతో కష్టపడి పోలీసు ఉద్యోగం పై ఉన్న మక్కువతో ఎస్ఐగా ఉద్యోగం సంపాదించాడు. 2020 బ్యాచ్‌కు సంబంధించిన ఆయన ఎస్ఐగా ఎంపికైన తరువాత మొదటిసారిగా వాజేడు పోలీసు స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా కొన్ని నెలలు బాధ్యతలు నిర్వహించాడు. ఆ తరువాత 2022లో పేరూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పాటు విధులు నిర్వహించి ఆ తరువాత ములుగు విఆర్‌కు బదిలీ అయ్యాడు. ఆ తరువాత 2024 జూన్ 17న వాజేడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పెంపొందిస్తూ ప్రజలకు సేవలు చేస్తున్నాడు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న ఎస్ఐ హరీశ్ తన సొంత రివాల్వర్‌తో నుదుటిపై కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడంతో మండల ప్రజలు విస్మయానికి గురయ్యారు.

# మహిళా కానిస్టేబుల్ పరువు హత్య



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త):
రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంప ట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా కానిస్టేబుల్ దారుణ హత్యకు గురైంది. కులాంతర వివాహం చేసుకున్నందుకు, పరువు కోసం సొం త అక్కనే తమ్ముడు కడతేర్చాడు. తానే తన అక్కను హతమార్చానని అంగీకరిస్తూ నిందితుడు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించి సిఐ సత్యనారాయణ సోమవారం తెలిపిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. రాయపోల్ గ్రామంలో కుర్మ కులానికి చెం దిన కొంగర పద్మ, మైసయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె వివాహమైంది. రెండవ కుమార్తె నాగమణి 2021లో కానిస్టేబుల్‌గా ఎంపికైంది. గతంలోనే రాయపోల్‌లో అదే కులానికి చెందిన యువకుడితో ఆమెకు పెళ్లి జరిగింది. అయితే, అతను వికలాంగుడు కావడంతో సంసారం సాఫీగా చేయక ఏడాది క్రితం మొదటి భర్త నుంచి ఆమె విడాకులు తీసుకుంది.తన క్లాస్‌మేట్, గత రెండుమూడేళ్ల నుంచి ప్రేమిస్తున్న తన సొంత ఊర్లోని బేగరి కులానికి బండారి శ్రీకాంత్‌ను గత నెల 10న యాదగిరిగుట్ట వద్ద వివాహం చేసుకుంది. అప్పటి నుండి హయత్‌నగర్‌లో ఉంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో రాయపోల్‌లోని అతని తమ్ముడు పరమేష్ వద్దకు ఆమె వచ్చింది. తల్లిదండ్రులు సంపాదించిన భూమిని తన పేరిట చేయాలని అక్క నాగమణిని పరమేష్ కోరగా ఆమె నివారించింది. దీనిని మనసులో పెట్టుకున్న తమ్ముడు భూమి విషయంలో తన పేరు మీద చేయడానికి నిరాకరించడంతో అక్కపై ప్రతీకారం తీర్చుకోవాలని ప్లాన్ చేశాడు. అందులో భాగంగానే సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో రాయపోల్ నుండి మాన్యగూడం మీదుగా హయత్‌నగర్‌కు స్కూటీపై ఆమె వెళుతున్న క్రమంలో పరమేష్ వెనుక నుండి కారులో వచ్చి నేరుగా ఢీకొనడంతో కింద పడిపోయింది. వెంట తెచ్చుకున్న వేటకొడవలితో ఆమె మెడపై దాడి చేయగా అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. అనంతరం నిందితుడు నేరుగా పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. కాగా, మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది.పరువు హత్య కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు భర్తాకి రాజు, సిహెచ్ జంగయ్య ఆవులు మల్లేష్, కెవిపిఎస్ జిల్లా నాయకుడు బి.సామెల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పరువు హత్యలు జరుగకకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ నాగమణి భర్త శ్రీకాంత్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరంగ్ , శ్రీకాంత్, వంశీ, వినయ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)
హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)
మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హెూదా,
యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హెూదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హెూదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హెూదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**-వివేక్,నాగరాజు ఏ కులానికి చెందిన వారో ప్రజలకు చెప్పాలి**

**-వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్**



వర్ధన్నపేట/డిసెంబర్2(జర్నలిస్ట్ వార్త ): మాదిగల పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గడ్డం వివేక్,కేఆర్ నాగరాజు లకు అక్కసు ఎందుకని,మాదిగలను అణచి వేసే పనిలో ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాదిగలలోనే గ్రూపులను ప్రోత్సాహిస్తూ మాదిగలలో చీలికలు తెచ్చే పని చేస్తున్నారని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆరోపించారు. సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాల సామాజిక వర్గం పేరుతో దళితులలో, మాదిగలలో చీలికలు తెచ్చే విధంగా కుట్రలు పన్నారని ఆ కుట్రలో భాగంగానే మాలల సింహ గర్జన పేరుతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఇష్టా రీతిన మాట్లాడరని అన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ కావాల్సిందేనని,కొంతమంది మాలలు కానీ ఎమ్మెల్యేలు కులం ఏంటి అనేది కూడా తెలియని ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం, మంత్రి పదవి దక్కించుకోవాలనే దురుద్దేశంతో ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మాల ఎమ్మెల్యేలు అని చెప్పుకుంటూ తిరిగే ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే వారి నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి నెలకొంటుందన్నారు.మాలలు స్వశక్తి పై ఎదిగారని, ఎవరి అభివృద్ధిని మాలలు అడ్డుకోవడం లేదు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న నేతలు తమ కులం ఏంటో వారు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించి,మాదిగల పట్ల వివక్ష చూపుతున్న ఎమ్మెల్యేలు వివేక్,నాగరాజు,వినోద్, సత్యం, వంశీకృష్ణ ఇతర ఎమ్మెల్యేలపై ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొని ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంజేపి ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు




ఐనవోలు/డిసెంబర్2(జర్నలిస్ట్ వార్త): అక్టోబర్ 23నుండి 29వ తేదీ వరకు జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మ జ్యోతి బాపులే అంతర్ పాఠశాలలో అండర్ 14,17,19 ఇయర్స్ కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, టెన్నికైట్,అథ్లెటిక్స్ క్రీడలు జరిగాయి.ఈ పోటీలలో 18 స్కూళ్ల నుండి దాదాపుగా 600 ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.అందులో భాగంగా మహాత్మ జ్యోతి బాపూలే ఐనవోలు బాలుర పాఠశాల నుండి అండర్ 17 కబడ్డీ పోటీలో పి. సిద్ధు 9వ తరగతి,బి. తులసి రామ్ 10వ తరగతి,అండర్ 17 వాలీబాల్ లో అభినేష్ 10వ తరగతి,అండర్ 14 కబడ్డీ క్రీడలో రాకేష్ 8వ తరగతి,అండర్ 14 ఖోఖో లో వి. హేమంత్ 8వ తరగతి,బి.కార్తీక్ 8వ తరగతి,200మీటర్లు రన్నింగ్ పోటీలో బి. కార్తీక్ 8వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 3వ తేదీ నుండి 6 వ తేది వరకు తుర్కపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.వీరిని ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత,ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.

# బోథ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బోథ్/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** బోథ్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సూది నరేష్ (V6 వెలుగు) ప్రధాన కార్యదర్శిగా గొడిసెల రమణ గౌడ్ (ముద్ర), కోశాధికారిగా లింగంపల్లి సంతోష్ (ప్రజా పక్షం) లు ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా మల్లెపూల గంగయ్య (ఆంధ్రజ్యోతి) ఇర్ల ఎర్రన్న (మన తెలంగాణ), జగదీశ్వర్ రెడ్డి (నమస్తే తెలంగాణ), రాథోడ్ దేవిదాస్ (నవ తెలంగాణ), మల్లేష్ (ఆంధ్ర ప్రభ) బొనగిరి కార్తీక్ (సాక్షి) పురుషోత్తం (వార్త), నంది కేశ్వర్ (ఈనాడు), సాయిని గంగాధర్ (ప్రభాత సమాచారం), టి,రమేష్ (తెలంగాణ వాణి) కే. ప్రవీణ్ (అరణ్య), తూము సూర్యం (దిశ), మునిగెల శ్రీధర్(ప్రజా శంఖారావం), షేక్ అలీ(ప్రజా జ్యోతి), కుమ్మరి వంశీ (జనం సాక్షి) రాజేష్ (సూర్య), మోహన్ (జర్నలిస్ట్ వార్త) సంతోష్ (మన చౌరస్తా), మంచికుంట సతీష్ (హన్స్ ఇండియా), వర ప్రసాద్ (సాక్షర)లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం తో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.

# శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**రాయపర్తి/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):**



ప్రతి విద్యార్థి శ్రీనివాస్ రామను జన్ ను ఆదర్శంగా తీసుకోవాలని మండల గణిత ఫోరం అధ్యక్షులు బివిఎన్ చార్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గుగులోత్ సునీత ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల గణితం ఫోరం అధ్యక్షులు శ్రీ విబిఎన్ చార్యులు గారు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం ప్రాముఖ్యత గురించి,శ్రీనివాస్ రామానుజన్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం టాలెంట్ టెస్టులో గెలుపొందిన విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశా. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీ బాబురావు,కోశాధికారి పి శ్రవణ్ కుమార్,,వీరభద్ర శర్మ,రవీందర్,సంధ్య,గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు తదనంతరం టాలెంట్ టెస్ట్ లో విజేతలకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు విజేతల వివరాలు ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ప్రథమ బహుమతి జి సాయి వర్ధన్ జడ్పీహెచ్ఎస్ కొండూర్, ద్వితీయ బహుమతి ఎమ్ రాజేందర్ జడ్పీహెచ్ఎస్ కొత్తూరు తృతీయ బహుమతి ఆర్, ఐశ్వర్య జడ్పిహెచ్ఎస్ మైలారం , తెలుగు మీడియం విభాగం నుండి కే వినయ్ జడ్.పి.హెచ్.ఎస్ కొలను పల్లి, రామ్ చరణ్ జడ్ పి హెచ్ ఎస్ కొలను పల్లి, మహాలక్ష్మి జెడ్ పి హెచ్ ఎస్ కొండూరు, గురుకుల పాఠశాల టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ రాయపర్తి నుండి ప్రథమ బహుమతి ఎస్ రిషిత, ద్వితీయ బహుమతి జి వైష్ణవి తృతీయ బహుమతి కే వైష్ణవి తదితరులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# కుష్టి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-నేటి నుండి 15 రోజులపాటు గ్రామాలలో లెప్రసీ వైద్య సర్వేలు**

**- సర్వే కి సహకరించాలన్న డాక్టర్ రత్న మనోహర్**

తల్లాడ/ డిసెంబర్ 02 (జర్నలిస్ట్ వార్త):

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం ,ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాలలో కుష్ట వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమం ( లెప్రసీ కేస్ డిడక్షన్ క్యాంపెయిన్ ) కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం సర్వే చేస్తున్నట్లు తల్లాడ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్న మనోహర్ సోమవారం వెల్లడించారు.

తల్లాడ మండలంలోని బిల్లుపాడు ,గ్రామాలలో స్థానిక ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటిలో ఎవరికైనా అనుమానాస్పద మచ్చలు కోసం పరిశీలించడం జరిగినది.

మన శరీరంపై రాగి వర్ణపు స్పర్శ లేని మచ్చలు ఎవరికైనా ఉన్నట్లయితే వారి వెంటనే స్థానిక ఆరోగ్య ఉపకేంద్రముల వద్దకు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి పరీక్షించుకోవాల్సినదిగా కోవల్లన్నారు. ఈ మచ్చలు మన శరీరంపై ఉన్న



ప్రాంతంలో వెంట్రుకలు రాలిపోతాయి, ఆ ప్రాంతంలో చెమట పట్టదు, ఆ ప్రాంతమునకు వేడి లేదా ఏదైనా వస్తువు తగిలినప్పుడు లేదా తాకినప్పుడు స్పర్శ కలగదు .ఇలాంటి మచ్చలు ఎవరికైనా శరీరంపై ఉన్నట్లయితే వైద్యనచే వ్యాధి నిర్ధారణ చేయించుకొని క్రమం తప్పకుండా మాత్రలు తప్పకుండితే వ్యాధి తగ్గిపోతుందని సూచించారు. ప్రజలందరూ ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి ఈ యొక్క సర్వే కి సహకరించవలన్నారు .



ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న మనోహర్,స్థానిక వైద్యాధికారిని డాక్టర్ నీష్మ డిపిఎంఓ శాస్త్రి, పీహెచ్సీ సూపర్వైజర్స్ భాస్కర్,పెద్ద పుల్లయ్య ఝాన్సీ,లక్ష్మి,భద్రమ్మ, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, శ్రావణి ,ఆశా కార్యకర్త నార పోగు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ. బాల భారతి విద్యాలయం విద్యార్థుల విజయకేతనం



**తల్లాడ/డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో తల్లాడ భారతి విద్యాలయం విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచారు, బాలుర విభాగంలో, యూ బి11 కే ప్రధమ బహుమతిని, యు -13. ఈ హరి, ద్వితీయ బహుమతిని, యు -15. ఈ హరి తృతీయ బహుమతిని, యు -17 కె హితేష్ శ్రీరంగా ద్వితీయ బహుమతిని,యు -17 ఈ హరి దృశ్య బహుమతిని, యు -19 ఈ, తరుణ్ తృతీయ బహుమతిని, ఓట్స్ విభాగంలో, ఎం, జపిన్ బాబు, ద్వితీయ బహుమతిని, ఎం, జెనీత్ బాబు, బాలికల డబ్ల్యూ భాగంలో, డి,ఉజ్వల, ఎస్.కె జపేరియా, పుదీయ బహుమతిని సాధించారు, ఈ విద్యార్థులను, కె,ఎస్,ఎం. విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపల్ తాళ్లూరు రామారావు, ఏ,వో, యాసమనేది శశాంక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# లగచర్ల కలెక్టర్‌పై దాడి ఘటనలో నిందితుడు సురేశ్‌కు పోలీస్ కస్టడీ

**రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించిన కోర్టు**

**దాడి ఘటనలో గత నెల 19న న్యాయమూర్తి ఎదుట లొంగిపోయిన సురేశ్**



వికారాబాద్: డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ): లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో నిందితుడు సురేశ్‌ను కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. లగచర్ల ఘటనలో సురేశ్ ఏ2 నిందితుడిగా ఉన్నాడు. రెండు రోజుల పాటు విచారణకు అనుమతించడంతో రేపు, ఎల్లుండి పోలీసులు అతనిని విచారించనున్నారు.లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కేసులో ఏ2 నిందితుడు సురేశ్ రాజ్ గత నెల 19న కొడంగల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట లొంగిపోయాడు. ఈ కేసులో అరెస్టైన నిందితులకు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను సంగారెడ్డి జైలుకు తరలించారు. ఈ కేసులోమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై ప్రధాన నిందితుడిగా అభియోగం మోపిన పోలీసులు అతనిని కూడా అరెస్ట్ చేశారు.

# కొండపోచమ్మ ఆలయం నిర్మానానికి స్థల పరిశీలన....



ఐనవోలు /డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ):

ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ఐనవోలు గ్రామంలోని ఊరగుట్ట పైన కొండపోచమ్మ ఆలయం నిర్మాణం చేయుటకు గుట్టపైన స్థల పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ, అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం భాను ప్రసాద్ శర్మ జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

## పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ):
ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్రెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.




# 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

**నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు**

**ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు**

న్యూఢిల్లీ, డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ):
పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ-నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.



# త్వరలో 2లక్షల ఉద్యోగాలు

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి**

**డి. శ్రీధర్ బాబు**



హైదరాబాద్ డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ):
ఈ నెలలోనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. ఇతర కార్పొరేషన్ రంగాల్లో పోటీ పరీక్షలు నిర్వహించి ఖాళీలు భర్తీ చేస్తున్నామని, పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలనేదే తమ ప్రభుత్వ ఆరాటమని అన్నారు. రాబోయే కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళు_న్నామని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రాంగణంలో 39వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష, మన రాష్ట్ర నైపుణ్యం ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా కృషి చేసిన మహనీయులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక పద్మ భుషణ్ డాక్టర్ వరప్రాద్ రెడ్డికి విశిష్ట పురస్కారం ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలుగు విద్యార్థుల చిత్ర లేఖనం చూశామని వారి నైపుణ్యం అమెరికా, మలేషియాలో కూడా కనిపిస్తుందన్నారు.ఓ పక్కన గత డిసెంబర్ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు అలవాటు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో విశ్వ విద్యాలయం స్థాపించబడిందని మంత్రి తెలిపారు. తమది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. 100 కంప్యూటర్లు అతి త్వరలో కేటాయిస్తామని, ఆర్టి ఫిషియల్ రంగంలో యువ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించే దిశగా ముందుకు పోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి కోటి రూపాయలు చెక్కును అందించిన పద్మ భూషణ్ డాక్టర్ వరప్రాద్ రెడ్డికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. దేశ విదేశాలలో తెలుగు భాష, సాహిత్యం, లలితకళల ఔన్నత్యాన్ని చాటుతున్న తెలుగు విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తుందని మంత్రి అభినందించారు. తెలుగు భాషా, సాహిత్యం, లలిత కళలు, సాంస్కృతిక రంగాల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం ప్రతియేటా వ్యవస్థాపన దినోత్సవ సందర్భంగా ఆయా రంగాలకు విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మకమైన విశిష్ట పురస్కారాన్ని అందజేస్తుందని అన్నారు.సాంస్కృతిక రంగానికి ఎనలేని సేవలనందిస్తున్న శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి 2023కి గాను లక్ష రూపాయల నగదు, ప్రశంసపత్రంతో పాటు విశిష్ట పురస్కారాన్ని మంత్రి శ్రీధర్ ప్రదానం చేశారు. ఐటీ, ఫార్మా, సేవారంగాలలో ఉపాధి ఉన్నప్పటికినీ లలితకళా రంగాలలో కూడా ఉపాధిని పొందే విధంగా తెలుగు విశ్వవిద్యాలయం గొప్ప నైపుణ్య శిక్షణా కేంద్రంగా నిలిచినందుకు సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం ప్రదానం చేస్తున్న విశిష్ట పురస్కారాన్ని పొందిన వరప్రసాద రెడ్డి వ్యక్తి కాదు వైద్య రంగంలో అసమాన కీర్తిని పొందిన శక్తిగా నిలిచారని, పురస్కారానికే ప్రత్యేక గౌరవాన్ని ఆపాదించారని ప్రశంసించారు.
ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం కేవలం రాష్ట్ర విశ్వవిద్యాలయమే కాదని, అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా పనిచేస్తూ అమెరికా, మలేషియా, మారిషస్ తదితర దేశాలలో తమ అనుబంధ సంస్థలు తెలుగు భాషా సాహిత్య వికాసానికై అవిరళ కృషి చేస్తున్నదని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించడానికి ప్రభుత్వ సహకారంతో భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుంటుందన్నారు. పురస్కార గ్రహీత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాద రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి తెలుగువారికి బలం, అస్తిత్వం అని వాటిని సమాజంలో కాపాడుకోవడానికి,అవి మరింత పరిఢవిల్లడానికి తెలుగు విశ్వవిద్యాలయం అవసరమని అందుకు ప్రభుత్వ సహకారం వాంఛనీయమని వరప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు అతిథులకు స్వాగతం పలుకుతూ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను, తెలుగు భాష, సాహిత్యాల ఔన్నత్యాన్ని, వాటి ప్రాభవాన్ని పెంచేందుకు విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టర్, గౌతంపొట్రు , అడిషనల్ కలెక్టర్ రాధిక , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎం.డి. సాబేర్ అలీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సి.సి రోడ్ నిర్మాణ పనులలో

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి





రాయపర్తి/డిసెంబర్ 2 (జర్నలిస్ట్ వార్త): సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గణేష్ కుంట తండాలో ఎస్డిఎఫ్ గ్రాంట్ నిధులతో చేపట్టిన సి.సి రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజి పడకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించీ,సకాలంలో పూర్తి చేయాలి అని అన్నారు,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదడానికి అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునావత్ శ్రీను ,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మునావత్ రవి, మండల యూత్ నాయకులు బొమ్మేర కళ్యాణ్ గౌడ్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనకు సభకు

## తరలి వెళ్లిన మాల మహానాడు నాయకులు

**-జెండా ఊపి ప్రారంభించిన**

**మాల సంఘం అధ్యక్షులు బండి బాలశౌరి**



**తల్లాడ (జర్నలిస్ట్ వార్త):** మాల మహానాడు సింహ గర్జన సభకు మాల సంఘం అధ్యక్షులు బండి బాలశౌరి ఆధ్వర్యంలో సోమవారం భారీగా వాహనాలను సంఘ బాధ్యులను తీసుకుని వెళ్లారు. హైదరాబాద్ కు వెళ్ళే ర్యాలీని తల్లాడలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ దళితులు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన మాల సోదరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దామవరపు నరసింహారావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు సిలవరాజు, నాయకులు కొండ జాన్ తదితరులు తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

# మహిళలు ఏమైనా కుందేళ్లా?

**పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి**

**కూడా లేదు**

**మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా**

**చౌదరి ఆగ్రహం**



హైదరాబాద్,డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ):
వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.

# పోలింగ్‌స్టేషన్‌లో ఓటర్ల సంఖ్య పెంపుతో ఇబ్బంది కాదా?'

**ఈసీ వివరణకు సుప్రీం ఆదేశం**



న్యూఢిల్లీ,డిసెంబర్ 2(జర్నలిస్ట్ వార్త ): ఒక పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గరిష్ఠ ఓటర్ల సంఖ్యను 1,200 నుంచి 1,500 వరకు పెంచాలని ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం(పిల్) పై సుప్రీంకోర్ట్ విచారణ జరిపింది. ఈ పిల్‌పై ఈసీ తన అభిప్రాయం చెప్పాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం సోమవారం ఈ ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ జరిపింది. పోలింగ్ స్టేషన్‌లో గరిష్ఠ ఓటర్ల సంఖ్య పెంచడానికి ఉన్న కారణాన్ని వివరిస్తూ మూడు వారాల్లోగా ఒక అఫిడవిట్ దాఖలు చేయాలని ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్‌ను ఆదేశించింది. గరిష్ఠ ఓటర్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించడం ఆందోళనకరమని, ఏ ఓటరు కూడా తన ఓటింగ్ హక్కును కోల్పోకూడదని సుప్రీం స్పష్టం చేసింది. 'ఒక్కో ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లో మొత్తం ఓటర్ల సంఖ్యను పెంచినప్పుడు కచ్చితంగా సదరు నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పార్టీలన్నింటినీ ఈసీ సంప్రదిస్తుంది' అని ఈసీ తరఫున హాజరైన న్యాయవాది మణిందర్ సింగ్ సుప్రీంకోర్ట్‌కు తెలిపారు. నిర్ణీత సమయం దాటినా- అప్పటికే పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారికి ఓటు వేసేందుకు ఈసీ అనుమతిస్తుందని స్పష్టం చేశారు.సుప్రీంకోర్ట్ బెంచ్ ఈ పిల్ తరువాతి విచారణను 2025 జనవరి 25కు వాయిదా వేసింది. ఈ తేదీలోపు పిటిషనర్‌కు ఈసీ తన అఫిడవిట్ కాపీని అందజేయాలని స్పష్టం చేసింది.ఎలక్షన్ కమిషన్ ఆగస్ట్ నెలలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ స్టేషన్‌లోని ఓటర్ల సంఖ్యను పెంచుతూ 2 ప్రకటనలు జారీ చేసింది. దీనిపై ఇందుప్రకాశ్ సింగ్ సుప్రీంకోర్ట్‌లో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. ఈసీ నిర్ణయం ఏకపక్షంగా ఉందని, ఎలాంటి అభిప్రాయ సేకరణ చేయకుండా, డేటాను విశ్లేషించకుండా ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఆరోపించారు.

# భక్తకన్నప్పలో మోహన్‌బాబు మనమరాళ్లు ఫస్ట్ లుక్ రిలీజ్



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విష్ణుతో పాటు, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ముఖేష్ రిషి తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మంచు ఫ్యామిలీ నుంచి మరో ఇద్దరిని పరిచయం చేసింది. ఈ సినిమాలో ఇప్పటికే మంచు విష్ణు కొడుకు నటిస్తుండగా.. తాజాగా మంచు విష్ణు ఇద్దరు కూతుళ్లు అయిన అరియానా, వివియానా కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం అరియానా, వివియానా పుట్టినరోజు సందర్భంగా.. ఈ విషయాన్ని మోహన్ బాబు తెలుపుతూ.. కన్నప్ప సినిమాతో నా మనవరాల్లు అరియానా, వివియానా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నందుకు ఆనందిస్తున్నాను. నటనపై వాళ్లకు ఉన్న అభిరుచి చూసి నాకెంతో గర్వంగా ఉంది. పరిశ్రమలో వారికి గుర్తింపురావాలని ఎంతోమందిలో స్ఫూర్తి నింపాలని కోరుకుంటున్నా అని మోహన్ బాబు రాసుకోచ్చారు.

# 8 ఏండ్ల తరువాత ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర




కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్టులు లాక్కోని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20 న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# ఎప్పుడూ టచ్ చేయని జానర్‌తో వరుణ్‌తేజ్



మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని, సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే వరుణ్ తేజ్ ప్రస్తుతం యాక్షన్ సినిమాలను పక్కనపెట్టి కొత్త జానర్‌లో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మూవీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు సమాచారం.. మెగా హీరో వరుణ్ తేజ్ కూడా ఫస్ట్ టైం ఈ జానర్‌లో సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి నెలలో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు సమాచారం. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి.


# మెహ్రీన్ అందాల మాయా జాలం



నాని హీరోగా నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాధ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మెహ్రీన్. ఈ అమ్మడిని కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అంటూ పిలిచే వారు. మిల్కీ బ్యూటీ తమన్నా మాదిరిగా స్కిన్ టోన్ అదిరి పోయిందని, మెహ్రీన్ కి సైతం మంచి ఫ్యూచర్ ఉందని కెరీర్ ఆరంభంలో చాలా మంది చాలా రకాలుగా అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ ఈ అమ్మడికి టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో భారీ విజయాలు సొంతం కాలేదు. చేసిన కొన్ని సినిమాల్లో ఎక్కువ శాతం ఫ్లాప్‌లు ఉన్నాయి. ఎఫ్ 2 వంటి సినిమాల్లో మంచి పాత్రలు దక్కించుకున్నా ఆ తర్వాత ఎక్కువ ఆఫర్లు దక్కించుకోవడంలో మెహ్రీన్ ఫెయిల్ అయ్యింది. కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాల వల్ల ఆఫర్లు తగ్గాయి అంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ఈ అమ్మడు చెప్పుకొచ్చింది. ఆ నిర్ణయాలు ఏంటి అనే విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో ఈమె ఇంకా అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంది. తన అభిమానులతో పాటు నెటిజన్స్ ని మాయ చేస్తూ అందంతో మత్తు చల్లినట్లుగా కవ్విస్తోంది. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం మెహ్రీన్‌కే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మహానుభావుడు, రాజా ది గ్రేట్, ఎఫ్ 2 సినిమాలతో సక్సెస్‌లు దక్కించున్న మెహ్రీన్ ఎఫ్ 3 తర్వాత పెద్దగా కనిపించడం లేదు. సినిమాల్లో ఎక్కువగా కనిపించకున్నా సోషల్ మీడియాలో మాత్రం మెహ్రీన్ రెగ్యులర్‌గా కనిపిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే అందాల ఆరబోత ఫోటోల కారణంగా రెగ్యులర్‌గా వార్తల్లో ఉంటుంది. కనుక ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మెహ్రీన్ అందానికి మరో అయిదు ఆరు ఏళ్లు పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి.మెహ్రీన్ ఒక సాధారణ సిక్కు ఫ్యామిలీలో జన్మించింది. చిన్న వయసులోనే కెనడాలోని టొరంటోలో మిస్ పర్సనాలిటీ సౌత్ ఆసియా కెనడా 2013 కిరీటాన్ని సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు మోడలింగ్‌లో రాణించిన మెహ్రీన్ కి సినిమాల్లో ఆఫర్లు వచ్చినా మోడలింగ్ కంటిన్యూ చేసింది. ఆ మోడలింగ్ అనుభవంతో ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో ఇప్పటికీ నటిస్తూనే ఉంది. ముందు ముందు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ బిజీ హీరోయిన్‌గా మారాలని ఆశ పడుతున్నట్లుగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. మరి మళ్లీ మెహ్రీన్‌కి ఆఫర్లు దక్కేనా చూడాలి.

# నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.



# శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి మెగా ప్రాజెక్టు

ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్టకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్. ఇటీవలే చిరంజీవికి ఆయన ఓ కథ వినిపించారని, ఆ కథ చిరంజీవికి కూడా బాగా నచ్చిందని, బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేయమని శ్రీకాంత్‌ని చిరంజీవి ఆదేశించారనేది ఫిల్మ్‌వర్గాల్లో బలంగా వినిపిస్తున్న టాక్. చిరంజీవి 'విశ్వంభర', శ్రీకాంత్ ఓదెల 'ప్యారడైజ్'.. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక, ఈ మెగా ప్రాజెక్ట్ ఉంటుందట. ఈ వార్త ఫిల్మ్ వర్గాల్లో పొక్కడంతో కుర్ర డైరెక్టర్లకు అవకాశాలిస్తూ భిన్నమైన ప్రయాణాన్ని చిరంజీవి సాగిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# సిల్క్‌స్మిత జీవితం ఆధారంగా..




సినిమా అంటే ఇష్టపడే ప్రతీ ఒక్కరికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు సిల్క్ స్మిత. 80లలో అగ్రహీరోలతో కలిసి నటించి తన హాట్ హాట్ అందాలతో ఇండస్ట్రీని ఓ ఊపు ఊపింది. కైపెక్కించే కళ్లతో మత్తెక్కించే అందంతో కుర్రకారు గుండెల్ని పిండేసింది. సిల్క్ స్మిత ఉందంటే చాలు ఆ సినిమాకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురవాల్సిందే. అయితే సిల్క్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని పాన్ ఇండియా స్థాయిలో మరో బయోపిక్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్‌లో ది డర్టీ పిక్చర్ అంటూ సినిమా రాగా బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పుడు సౌత్ నుంచి సిల్క్ లైఫ్ స్టోరీపై మరో సినిమా రాబోతుంది. సిల్క్ స్మితా ది క్వీన్ ఆఫ్ ది సౌత్ అంటూ ఈ సినిమా రాబోతుండగా.. చంద్రికా రవి సిల్క్ పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రంతో జయరామ్ అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. కాగా నేడు సిల్క్ స్మిత జయంతి. ఈ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. 80లలో సిల్క్ స్మిత తన నటనతో ఎంత పాపులర్ అయ్యిందో చూడవచ్చు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కూడా స్కిల్ స్మిత గురించి అడిగి తెలుసుకుంది అంటే ఎంత ఇంపాక్ట్ చూపించిందో చెప్పనవసరం లేదు. వచ్చే ఏడాది ఈ సినిమా తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందో భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.